






# నేను శీనన్న వెంటే...

- స్పష్టం చేసిన కోరం కనకయ్య
- ఆయన శక్తి బీఆర్ఎస్‌కు తెలియదు
- ఇల్లెందు ఎవరి సొత్తుకాదంటున్న కోరం
- నేడు భారీ సమ్మేళనం
- స్వచ్ఛందంగా తరలివస్తున్న అభిమానులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు
- అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు

**ఇల్లెందు-విజయం న్యూస్:** మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటే నేను ఉంటానని మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రికొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య స్పష్టం చేశారు. సోమవారం ఇల్లందు పట్టణ శివారులో పొంగులేటి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్న క్రమంలో 'విజయం' తెలుగు దినపత్రికలో 'బీఆర్ఎస్ కు కోరం గుడ్ బై' కథనం రాయగా, ఆ కథనానికి అనూహ్య స్పందన లభించింది. ఉన్నది ఉన్నట్లు, విన్నది విన్నట్లుగా కథనం రాశారని వందలాది మంది విజయం పత్రిక ప్రతినిధులకు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. ఈ క్రమంలో కోరం కనకయ్య విజయం ప్రతినిధితో మాట్లాడి పార్టీ మార్పు, రాజకీయ భవిష్యత్, పొంగులేటి ఆత్మీయ సమ్మేళన పర్యటన వివరాలను వెల్లడించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శక్తి బీఆర్ఎస్ పార్టీకి తెలియదని, ఆయన ఓ హనుమంతుడని అన్నారు. ఆయన శక్తి ఎంటో బీఆర్ఎస్ నాయకులు కనిపెట్టలేకపోయారని, తెలిసిన తెలియనట్లే నటించారని సంచలన వ్యాఖ్యలు చేశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాలాంటి గిరిజన పుత్రులకు అండగా పేదప్రజలకు పెద్దన్నగా నిలుస్తున్నారని, ఈ అంటే ఉమ్మడి జిల్లా ఏకపక్షంగా పొంగులేటి వైపు పయనించే అవకాశాలున్నాయని కోరంకనకయ్య స్పష్టం చేశారు. నేను కూడా ప్రస్తుత పరిస్థితులలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని నమ్ముకుని రాజకీయం చేస్తున్నానని, ఆయన ఏ పార్టీలోకి వెళ్లిన ఆయన వెంటనే ఉంటాని, ఆయనతో వెళ్లిపోవడానికి నేను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. నాకు రాజకీయాలు ముఖ్యం

- మిగతా 2లో



## దళిత, గిరిజనులకు అండగా
# కాంగ్రెస్ జెండా

- తెలంగాణలో రాచరిక వ్యవస్థ కొనసాగుతుంది
- నేటికి దళిత,గిరిజనులపై దాడులు జరుగుతున్నాయి
- దళిత, గిరిజనులపై దాడులను సహించేది లేదు
- దళిత గిరిజన ఆత్మగౌరవ సభలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

**(ఖమ్మంప్రతినిధి -విజయంన్యూస్):** ఆత్మగౌరవం కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఇంకా దళిత, గిరిజనులపై దాడులు, అవమానాలు జరుగుతుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారంనాగర్ కర్నూల్ జిల్లా, బిజినేపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దళిత గిరిజన ఆత్మగౌరవ సభను నిర్వహించగా, సమావేశానికి అతిథులుగా పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క హాజరైయ్యారు. ఈసందర్భంగా మధిర శాసనసభ్యులు, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాచరిక వ్యవస్థలో లేదు సంపూర్ణ ప్రజాస్వామ్యంలో ఉందన్న విషయాన్ని పాలకులు గ్రహించాలని సూచించారు. ఆపార రాజకీయ అనుభవం కలిగిన, మాజీ మంత్రి

- మిగతా 2లో

# సత్తుపల్లిపై షర్మిల బాణం..





- రంగంలోకి ఓ మహిళ నేత
- గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్న మాజీ మంత్రి శిష్యురాలు
- ఇక నుంచి ప్రచారం... శివరాత్రి ముహూర్తం.. ముమ్మర ఏర్పాట్లు

ఎందరో మహానాయకులు బరిలో నిలిచి గెలిచిన నియోజవకర్గంలో తొలిసారిగా మహిళ నేత బరిలో నిలిచేందుకు సై అంటోంది.. పక్క రాష్ట్ర పార్టీలో గెలిచి, అధికార పార్టీలో చేరి ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులందరికి చైర్మన్ గా పనిచేసిన ఆమె, ఓ మహిళ ప్రాతినిథ్యం వహిస్తున్న పార్టీలో ఇటీవలే చేరింది. ఆ తరువాత సత్తుపల్లి నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అధినేత్రికి చెప్పిన వెంటనే అంగీకరించగా, అతి త్వరలోనే ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే స్థానికంగా నివాసం ఏర్పాటు చేసుకున్న ఆ మహిళ నేత వరసగా మూడు సార్లు హ్యాట్రిక్ విజయం సాధించి, నాల్గొవ సారి కూడా గెలుస్తానని ధీమా వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే పై పోటీ చేసేందుకు సై అంటోంది.. ఆమె ఎవరు.?? ఎక్కడ నుంచి వచ్చారు..? అక్కడే ఎందుకు పోటీ చేయాలనుకుంటున్నారో..? **విజయం ప్రతినిధి అందించే ప్రత్యేక కథనం ఇది.**


**ఖమ్మంప్రతినిధి, జనవరి 13 (విజయం న్యూస్):** రాష్ట్రంలోని నియోజకవర్గాలలో సత్తుపల్లికి ప్రత్యేక స్థానం ఉంది...ఖమ్మం జిల్లాకే తలమానకమైన నియోజకవర్గం సత్తుపల్లి నియోజకవర్గం... ఎందరో మహానీయులను అందించిన ఆ నియోజకవర్గం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన జలగం వెంగళరావు, జలగంప్రసాద్ రావు, తుమ్మల నాగేశ్వరరావు లాంటి రాజకీయ మేథావులను అందించిన నేల ఇది. ఆ నేల ప్రస్తుతం పునర్వీభజనలో ఎస్సీ రిజర్వేషన్ కావడంతో బయట నియోజకవర్గ వ్యక్తులకు ప్రాధాన్యత నిచ్చింది.. తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలకు కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గంలో ఆ సామాజిక వర్గానిదే అధిపత్యం ఎక్కువ ఉంటుంది. విభిన్న సంస్కృతుల గుమ్మంగా రాజకీయ చిత్రపటంలో చోటు కలిగి ఉంది. తూర్పు, పశ్చిమ కృష్ణాజిల్లాలకు సరిహద్దుగానూ ఖమ్మం జిల్లాకు మొదటి నియోజక వర్గంగా ఏర్పడింది. సత్తుపల్లి ప్రజలకు

- మిగతా 3లో

# బ్రాండెడ్ ముసుగులో జనరిక్ మందుల మాయాజాలం

- కళ్ళముందే జరుగుతున్న కనికట్టు
- ప్రజలకు అవగాహన లోపమే యాజమాన్యాల పెట్టుబడి
- అవసరాన్ని మించి చిట్టి రాస్తే ఆర్ఎంపీలకు కమిషన్
- గోడకు పత్రము తప్ప ఫార్మసిస్ట్ కరువు
- అధికారులకు ప్రతి నెల వాటాలు ఉన్నాయా?

**జనరిక్ మందులు లభించడం పేదలకు వరం లాంటిది. ఏది అమ్ముతున్నారో? ఏది కొంటున్నారో? తెలుసుకోలేని పరిస్థితి..ఏజెన్సీ ప్రాంత బడుగు వర్గాల ప్రజలతో పాటు ధనికుల దుస్థితి. బ్రాండెడ్ పేరుతో జనరిక్ మందులను అంటగట్టి భారీ మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్న ఛాయలు వెంకటాపురం మండల కేంద్రంలో కనిపిస్తున్నాయి. ఇల్లు గుల్లైనా రోగాన్ని జయించేందుకు సిద్ధపడతారనే నెపంతో మందుల దుకాణదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ప్రబలుతున్నాయి.**



**నూగురు వెంకటాపురం /జనవరి 22/ విజయం న్యూస్:** ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు బ్రాండెడ్ మందులంటే ఏమిటి? జనరిక్ మందులంటే ఏమిటి? రెండింటి నడుమ వ్యత్యాసం ఏమిటో తెలియదు. తక్కువ ధరలకు లభించే మందులకు రోగి జబ్బు నయం కాదు..ఎక్కువ ధరలకు లభించే మందులకు రోగి జబ్బు నయం అవుతుందన్న అపోహ ప్రజల్లో గాఢంగా ఉంది. ఈ అపోహను రేకెత్తించినది ఫార్మా కంపెనీలకు అమ్ముడుపోయిన కొందరు వైద్యులేనని చెప్పాలి.

ప్రజల్లో ఉన్న అపోహని బూచిగా చూపిస్తూ బ్రాండెడ్ ముసుగులో జనరిక్ మందులను అమ్మకాలు జరిపి లక్షల రూపాయలు కూడగట్టుకోవడంలో వెంకటాపురం మెడికల్ దుకాణ నిర్వాహకులు ముందంజలో ఉంటున్నారని పలువురు వాదనలు వినిపిస్తున్నాయి. ప్రజల్లో అవగాహన లోపం వల్ల దర్జాగా దోపిడీకి తెర లేపారని ఆరోపణ ఉంది. రోగుల జేబులకు చిల్లులు పెడుతూ, ప్రజల నమ్మకాన్ని సొమ్ము చేసుకుంటున్నారని కథనాలు బలంగా వినిపిస్తున్నాయి. మందులపై బ్రాండెడో! జనరికో? రాసి ఉండదు. రోగుల అవసరం యాజమాన్యాలకు అవకాశం గా మారింది. అవగాహన లోపం యాజమాన్యాల పెట్టుబడిగా మార్చుకున్నారు. ఇలా ప్రవేట్ వైద్యులు ఏది చెబితే అది.. ఎంత చెబితే అంత అనేవిధంగా ఏజెన్సీలో నెలకొంది. దైవాన్ని నమ్మేవారు కొందరే ఉంటారు. కానీ వైద్యుని మాటలు అందరూ నమ్మాల్సిందే. ఈ విషయాన్ని గ్రహించిన కొందరు ఆర్ఎంపీల సైతం మందుల దుకాణాలతో బేరం కుదుర్చుకొని కమిషన్ల కోసం అవసరాన్ని మించి చిట్టీలు రాస్తూ లాభాలు దండుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

2017 ఎంసీఐ(మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) ప్రకారం ఏ వైద్యుడు అయిన కెమికల్ ఫార్ములాను మాత్రమే రాయాలి. రాసిన అక్షరాలు కూడా రోగికి అర్థం కావాలని సూచనలు ఉన్నాయి. కానీ వైద్యుడు రాసిన అక్షరాలు మెడికల్ దుకాణ నిర్వాహకుడికి తప్ప నుదుటి తల రాత రాసిన బ్రహ్మకు కూడా అర్థం కాని విధంగా ఉంటుంది.

కళ్ళముందే ఇంత కనికట్టు జరుగుతుంటే ఏమి చేయలేని దీనస్థితిలో సామాన్యులు విలవిలలాడుతున్నారు.

**బ్రాండెడ్ మందులు, జనరిక్ మందులు మధ్య వ్యత్యాసం:**

ఒక కొత్త మందును కనుగొనడానికి ఫార్మా కంపెనీలు అనేక పరిశోధనలు, పరీక్షలు జరిపి మందును మార్కెట్లోకి ప్రవేశపెడతాయి. అందుకు ప్రతిఫలంగా ఆ మందు తయారీపై ఆ కంపెనీకి ప్రభుత్వాలు కొంత కాలం పాటు (20 సం.లు) పేటెంట్ హక్కులు కల్పిస్తాయి. వాటి ధరలను కంపెనీలే నిర్ణయించి విక్రయిస్తారు. అలా తయారు చేసిన మందులను బ్రాండెడ్ మందులు లేదా స్టాండర్డ్ మందులు అని పిలుస్తారు.

ప్రధమంగా తయారుచేసిన కంపెనీ యొక్క పేటెంట్ కాలం ముగిసిన పిమ్మట అదే మందును, అదే ఫార్ములాను ఉపయోగించి, తయారుచేసి మార్కెట్లోకి విడుదల చేయొచ్చు. అలా తయారు చేసిన మందులను 'జనరిక్ మందులు'గా పరిగణిస్తారు.

జనరిక్ మందు తయారు చేసి ఎటువంటి పరిశోధనలు, క్లినికల్ ట్రయల్స్ జరపనవసరం లేదు. అందువలన జనరిక్ మందుల ధరలు, బ్రాండెడ్ మందుల ధరలతో పోలిస్తే 30% నుండి 80% తక్కువ ధరలలో లభిస్తాయి. వీటిపై ముద్రించబడే ఎమ్మార్పీ ధరల కంటే తక్కువ రేటుకి మనకు అమ్ముతారు.

**గోడకు పత్రం తప్ప ఫార్మసిస్ట్ ఉండదు:**

మండలంలోని ఏ మందుల దుకాణాన్ని చూసిన ఫార్మాసిస్టు జాడ కనిపించదు. ఫార్మసిస్ట్ కు డిగ్రీ అర్హత తప్పక ఉండాలి. ఫార్మసిస్ట్ చట్టం ప్రకారం అర్హత లేనివారు ఉంటే ఆరు నెలలు జైలు శిక్ష ఉంటుంది. కానీ పదవ తరగతి తరువాత ఏదైనా డిప్లమా చదివితే చాలు అన్నట్లుగా మండలంలోని



వాతావరణం కనిపిస్తుంది. అన్ని మెడికల్ దుకాణాలు జల్లెడ పట్టిన ఒక్క ఫార్మాసిస్టు కూడా కనిపించడు. గోడకు ధ్రువీకరణ పత్రం మాత్రమే అలంకారప్రాయంగా వేలాడుతూ దర్శనమిస్తుంది.

**అధికారులకు ప్రతినెల వాటాలు ఉన్నాయా...**

మండలంలోని మందుల దుకాణాల నుండి అధికారులకు ప్రతి నెల వాటాలు అందించడం వలనే పర్యవేక్షణ కరువైందనే విధంగా పరిస్థితులు నెలకొంటున్నాయి. చిన్నోడి నుండి పెద్దోడి వరకు ఏదో ఒక సమయంలో ఔషధాల అవసరం తప్పనిసరి. అమ్మేది జనరిక్.. పుచ్చుకునేది బ్రాండెడ్ తరహాలో సాగుతుందని కొందరు ఆరోపిస్తున్నారు. మందులలో కూడా జనరిక్ ఔషధాలు ఉంటాయని, అవి కూడా తక్కువ ధరలకు లభిస్తాయనే విషయం చాలామందికి తెలియదు. అందువల్లనే యాజమాన్యాలు అధికారులను గుప్పిట్లో ఉంచుకొని ఇష్టానుసారంగా ఆటలు ఆడుతున్నారని మేధావులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఔషధాల దుకాణాలపై దాడులు నిర్వహించి, చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

---

## దళిత, గిరిజనులకు అండగా
# కాంగ్రెస్ జెండా

(మొదటి పేజీ తరువాయి)


నాగం జనార్ధన్ రెడ్డి మార్కండేయ ప్రాజెక్టు సందర్శనకు వెళ్తున్న క్రమంలో ఆయన వెంట వెళ్ళిన గిరిజనుడు వాల్య నాయక్, దళిత నాయకుడు రాములు ను కింద పడవేసి మెడపై కాలు వేసి తొక్కిన దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మా జెండా మోస్తే చాలు... ఎవరినైన చంపుకోండి.. అని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ధైర్యంతోనే ఆ పార్టీ నాయకులు ఈ దుశ్చర్యకు ఒడిగట్టారని, ప్రభుత్వం అండ చూసుకుని ఆ పార్టీ నాయకులు చేస్తున్న ఆగడాలు పేట్రేగిపోతోన్నాయి. ఇంకా వీటిని సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రజల సమస్యల్ని అడిగిన దళిత, గిరిజన కార్యకర్తల గొంతుపై కాలు మోపిన దుర్మార్గాన్ని, దుశ్చర్యని తెలంగాణ సభ్య సమాజం చూస్తూ ఊరుకోదని చెప్పడానికే బిజినేపల్లి వచ్చామని, గిరిజనుడు వాల్య నాయక్, దళిత నాయకులు రాములు పై జరిగిన దాడి వారి పైన జరిగిన దాడిగా భావించడం లేదు. ఇది తెలంగాణ ఆత్మగౌరవ పోరాట సమస్యగా భావిస్తున్నామని తెలిపారు. మాజీ పిసిసి అధ్యక్షులు మల్లు అనంత రాములు లాంటి పెద్ద నాయకులు ఈ పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించి, సామాజిక న్యాయం కావాలని తిరుగాడిన గడ్డపై న దళితులపై జరిగిన దాడిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. దళిత, గిరిజనులపై ఇలాంటి దాడులు జరుగుతుంటే ఇంకా చూస్తు ఊరుకోమన్నారు. దళిత, గిరిజనులపై దాడులు చేసిన వారిని వదిలి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రాజెక్టు కట్టాలని సర్కార్ ను నిలదీసిన మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి పై పోలీసులు మహిళను తిట్టాడన్న నెపం మోపి అక్రమంగా కేసులు పెట్టడం అన్యాయని ఖండించారు. పోలీసులు ప్రజలను సంరక్షించడానికి ఉద్యోగాలు చేయాలి కానీ, అధికార పార్టీ చెప్పు చేతుల్లో పని చేయడానికి కాదు అన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు వస్తుంటాయి. పోతుంటాయి. చట్ట ప్రకారంగా పని చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నానని భట్టి విక్రమార్క పోలీసులకు విజ్ఞప్తి చేశారు. చట్ట ప్రకారంగా పని చేయకుండా ప్రభుత్వానికి తొత్తులుగా మారి అక్రమంగా కేసులు పెట్టి ఇలాగే చేస్తామని చెప్పడం పోలీసు శాఖకి మాయని మచ్చ తేవడమే. రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్న ధర్మంగా పాలన చేయాలి. న్యాయంగా ఉండాలి. చట్టం ప్రకారం నడవాలి. భిన్నంగా వ్యవహరిస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. బీహార్లో దళితులపై ఊచకోత జరిగినప్పుడు స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ అక్కడికి వెళ్లి నేనున్నానని ధైర్యం చెప్పింది. అదే స్ఫూర్తితో తెలంగాణలో దళితులకు, గిరిజనులకు ఎక్కడ అవమానాలు జరిగిన, అన్యాయం జరిగిన కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, దళిత గిరిజనులకు అండగా కాంగ్రెస్ పార్టీ నాయకులుగా మేము ఉన్నామని భరోసా కల్పించారు.

---

# నేను శీనన్న వెంటే...

(మొదటి పేజీ తరువాయి)

కాదని, నమ్ముకున్న వ్యక్తిని మోసం చేయొద్దు అనే ఏకైక లక్ష్యంతో అడుగులేస్తున్నానని అన్నారు. అదేవిధంగా గత నాలుగేళ్లలో ఇల్లందు నియోజక వ్యాప్తంగా తనను అవమానించే పనులు చేశారని, అలాగే నా అభిమానులు, తన వర్గీయులు, కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులకు గురిచేశారని, ఇబ్బందులు పడ్డారని అన్నారు. మా కార్యకర్తలను బ్లాక్మెయిలింగ్ టార్గెట్ రాజకీయాలు చేస్తూ వారిని ఎంతో ఇబ్బందులకు గురి చేశారని చెప్పారు. పొంగులేటి ఎటువైపు వెళ్లిన కండ్లు మూసుకుని వెళ్తానని, ఆయన వెంట ఉంటే ఒక భరోసా ఉంటుందన్నారు. ఆయన రాబోయే రోజుల్లో కచ్చితంగా తనను గెలిపించి తీరుతారని చెప్పారు.



**నేడు పొంగులేటి ఆత్మీయ సమ్మెళనం**

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇల్లెందు నియోజకవర్గంలో పొంగులేటి ఆత్మీయ సమ్మెళనం కార్యక్రమాన్ని ఈనెల 23న ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నరని తెలిపారు. ఎప్పుడు జరగనంతగా కనివిని ఎరగని రీతిలో ఈ ఆత్మీయ సమ్మెళనం కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పొంగులేటి, కోరం కనకయ్య అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యే అవకాశం ఉంది. ఇల్లందు నియోజకవర్గంలోని ఐదు మండలాలతో పాటు ఇల్లెందు మున్సిపాలిటీ నుండి వేలాది మంది జనం హాజరయ్యేందుకు సిద్ధమవుతున్నారు. నేడు 12 గంటలకు సమ్మెళనం ప్రారంభమై ఒంటిగంటకు ముగుస్తుందని తెలిపారు.

**ఇల్లెందు ఎవరి సొత్తు కాదు**

ఇల్లెందు ఎవరు సొత్తు కాదని, ఇక్కడ ప్రజల సొత్తు అని, అది నిరూపించేందుకు భారీ సమ్మెళనం ఏర్పాటుకు రూపకల్పన చేశామని కోర కనకయ్య తెలిపారు. .స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు అభిమానులు బిఆర్ఎస్ కార్యకర్తలు కార్యకర్తలు స్వచ్ఛందంగా సమయుతమయ్యారు. ఇల్లందు మండలం లలిత పురం వద్ద భారీ ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు.కోరం శీనన్నకు సంబంధం లేకుండానే ఏర్పాట్లు చేయడం విశేషం.ఈ ఆత్మీయ సమ్మెళ నానికి పెద్ద ఎత్తున నియోజకవర్గ వ్యాప్తంగా అభిమానులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు హాజరై అవకాశం ఉంది.అంతేకాదు కనివిని ఎరగని రీతిలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.

**విఫలం కోసం అనేక ప్రయత్నాలు?**

ఆత్మీయ సమ్మెళనం విఫలం కోసం అనేక ప్రయత్నాలు చేస్తున్నారు.స్థానిక ప్రజా ప్రతినిధులను వెళ్లకుండా ఆంక్షలు విధిస్తున్నారు.అయినప్పటికీ స్వచ్ఛందంగా వెళ్లేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు శీనన్న కోరం అభిమానులు బీఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధమవుతున్నారు.గార్ల, బయ్యారం, కామేపల్లి, టేకులపల్లి, ఇల్లెందు మండల, పట్టణాల నుండి భారీ ఎత్తున హాజరై అవకాశం ఉంది.

**పోటాపోటీగా మరో సమ్మెళనం**

కోరం కనకయ్య నిర్వహిస్తున్న భారీ సమ్మెళనానికి పోటాపోటీగా ఇల్లందు మున్సిపాలిటీ మూడు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పాలకవర్గం నేతృత్వంలో మరో సమ్మెళ నిర్వహిస్తున్నారు. ఇల్లెందు మార్కెట్ యార్డ్ వేదికగా సమ్మెళనాన్ని నిర్వహిస్తున్నారు.కేవలం కోరం సమ్మెళనాన్ని విఫలం చేసేందుకే ఈ సమ్మెళనాన్ని ఏర్పాటు చేస్తున్నారని కోరం కనకయ్య అభిమానులు మండిపడుతున్నారు. నేడు ఏం జరుగుతుందో ఎవరి బలబలాలు తేలుతాయో వేచి చూడాలి.

# సత్తుపల్లిపై షర్మిల బాణం...

(మొదటి పేజీ తరువాయి)

పక్కజిల్లాల సంస్కృతి, సంప్రదాయాలతో తగినంత సత్సం భందాలను కలిగివుంటుంది. 1952 వరకు వేంసూరు నియోజకవర్గంగా వున్న ఈ ప్రాంతం ఆ తరువాత నైసర్గిక స్వరూపం ప్రాతిపదిక ఆధారంగా సత్తుపలి నియోజక వర్గంగా ఏర్పడింది. భౌగోళికం గానూ, చార్రితకంగానూ, రాజకీయంగానూ మొదటినుంచి ప్రత్యేకతలను చాటు కుంటోంది. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్యం వరకు నియోజకవర్గ చరిత్ర స్ఫూర్తిదాయకంగా వుంటుంది. తెలంగాణా, ఆంధ్రా ప్రాంతాల సమ్మేళనంతో అధికశాతం అటవీ ప్రదేశం కలిగిన నియోజకవర్గంగా ఉంది. రాజకీయ చైతన్యం కలిగిన నియోజకవర్గంగా దేశంలో గుర్తింపు పొందిన సత్తుపల్లి నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత జలగం వెంగళరావు గణనీయ మైన అభివృద్ధి చేశారు. కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న సత్తుపల్లి నియోజకవర్గంలో జలగం వెంగళరావు, జలగం ప్రసాద్ రావు, జలగం వెంకట్రావులు విజయం సాధించారు. ఒక కుటుంబానికే పరిమితమైన ఆ నియోజకర్గంలో తుమ్మల నాగేశ్వరరావు షాక్ ఇచ్చారు. ఆ తరువాత మళ్లి ఓటమి చెందినప్పటికి తిరిగి వరసగా తుమ్మల గెలవడంతో నియోజకవర్గం మొత్తం తెలుగుదేశం పార్టీగా మారిపోయింది. కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న





సత్తుపల్లి తెలుగుదేశం పార్టీ కంచుకోటగా మారింది.. ఇప్పటి వరసగా మూడు సార్లు తెలుగుదేశం పార్టీ విజయం సాధించింది. 1994 నుంచి 2018 ఎన్నికల వరకు ఆరు సార్లు ఎన్నికలు జరిగితే అందులో ఒక్కసారి మాత్రమే కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. అది కూడా వైఎస్ రాజశేఖర్ రెడ్డి హావ్వా కొనసాగుతున్న సందర్భంలో గెలిచింది మినహా, కాంగ్రెస్ గెలుచుకోలేదు. దీంతో సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ లేకుండా పోయింది. అలాంటి నియోజకవర్గంలో రాజన్న రాజ్యం పేరుతో రాజకీయ రణరంగంలోకి వస్తున్న వైఎస్ షర్మిళ పార్టీ తరుపున ఓ మహిళ నేత పోటీ చేసేందుకు సై అంటోంది.. ఆమెది ఈ జిల్లా కాకపోయినప్పటికి సమీప నియోజకవర్గం కావడం, జిల్లా ప్రజలకు మంచి పరిచయాలు ఉండటంతో సత్తుపల్లి లో పోటీ చేయాలని నిర్ణయించుకుంది. అందుకు గాను పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిళ సంపూర్ణ మద్దతు ఉన్నట్లుగా ప్రచారం జరుగుతున్నది.

**మాజీ మంత్రికి శిష్యురాలిగా గుర్తింపు**

ఆమె మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు శిష్యురాలు. 2014 ఎన్నికల్లో ఖమ్మం నుంచి పోటీ చేసి ఓటమి చెందిన తుమ్మల నాగేశ్వరరావు 2015లో తెలుగుదేశ పార్టీ నుంచి టీఆర్ఎస్ పార్టీలో చేరగా, అప్పుడు కూడా ఆమె చేరింది. ఆ తరువాత ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ గా ఎన్నికైయ్యారు. ఆమె ఎవరంటే..? గడిపల్లి కవితా. తుమ్మల నాగేశ్వరావుతో పాటు 2015 నుంచి 2021వరకు తుమ్మల నాగేశ్వరరావుతో టీఆర్ఎస్ పార్టీలో ఉన్న ఆమె ఎవరు ఊహించని విధంగా వైఎస్ షర్మిళ నూతనంగా ఏర్పాటుచ సిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అవిర్భావ సభలో ఖమ్మంలో ఆమె ఆ పార్టీలో చేరారు. అనంతరం 2022లో ఉమ్మడి జిల్లాకు కోఆర్డినేటర్ గా వైఎస్ షర్మిళ, గడిపల్లి కవితాను నియమించారు. ఆమె ప్రస్తుతం వైఎస్ఆర్ టీపీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ గా పనిచేస్తున్నారు.

**శివరాత్రి నుంచి ప్రచారం షురూ..**

వైఎస్ఆర్టీపీలో చేరిన అనంతరం సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతలు తీసుకున్న గడిపల్లి కవితా ఆ తరువాత సత్తుపల్లి నియోజవర్గంలో చేపట్టిన అనేక కార్యక్రమాలకు ఆమె హాజరైయ్యారు. ఉమ్మడి జిల్లాకు కోఆర్డినేటర్ గా బాధ్యతలు తీసుకున్న ఆమె ఒక వైపు పార్టీని బలోపేతం చేస్తూనే, మరో వైపు సత్తుపల్లి నియోజకవర్గంలో అడపదడపా కార్యక్రమాలకు హాజరవుతున్నారు. అయితే వైఎస్ఆర్ టీపీ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిళ పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని ప్రకటించగా, సత్తుపల్లి నుంచి గడిపల్లి కవితాను రంగంలోకి దింపేందుకు షర్మిళ గ్రిన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో ఆమె శివరాత్రి ముహుర్తంగా ప్రచారం చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

(బీఆర్ఎస్‌లో వర్గపోరు కవితాకు కలిసి వస్తుందా..?
పార్ట్ -2 అతి త్వరలో)



# అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

- ఖమ్మం నగర అభివృద్ధి దేశానికే ఆదర్శం
- ఖమ్మంలో రూ.2.28 కోట్లతో సెంట్రల్ డివైడర్, లైటింగ్‌ను ప్రారంభించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్




**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** ఖమ్మం నగరంలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి యావత్ రాష్ట్రానికే ఆదర్శమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 58వ డివిజన్ రాపర్తి నగర్ సెంటర్ నుండి TNGOS కాలని వరకు రూ. 2.28 కోట్లతో నిర్మించిన సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ ను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గడిచిన ఎనిమిదేళ్లలో రాష్ట్రప్రభుత్వం ఖమ్మం అభివృద్ధికి కోట్లాది రూపాయలు విడుదల చేసిందన్నారు. 75 ఏళ్లలో జరగని అభివృద్ధి కేవలం ఏడేళ్లలోనే సాధ్యమైందన్నారు.


సొంత ఇంటిని శుభ్రం చేసుకున్న మాదిరిగా ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటూ నేడు ఖమ్మం రాష్ట్రానికే ఆదర్శంగా నిలువటం గర్వంగా ఉందన్నారు. తాను ఖమ్మం అభివృద్ధిలో భాగస్వాములు అయి తన వంటి కర్తవ్యంగా ఖమ్మంను టైర్ సిటీస్ వరుసలో నిలుపలని ధృఢంగా సంకల్పించుకున్నానని అది నేడు ఆచరణలో చేసి చూపించగలిగామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఅర్ గారు నేతృత్వంలో, పురపాలక మంత్రి కేటిఆర్ గారి సహకారంతో నేడు ఖమ్మం జిల్లా రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లుకు ఆదర్శంగా నిలువడం మనకు గర్వకారమనారు. ఖమ్మం నగరం చిన్న చిన్న రోడ్లతో ట్రాఫిక్ సమస్యలతో ఉండేది.. ఇపుడు ఎక్కడ అయిన ఏ రోడ్లు చూసినా విశాలంగా ఉన్నాయి. రోడ్లు విస్తరించామ ని ఖమ్మంలో సరైన స్మశాన వాటిక ఒక్కటి కూడా ఉండేది కాదని, కానీ ఇప్పుడు బల్లెపల్లి, కాల్వఒడ్డు వైకుంతధామంల ముందు సెల్ఫీలు తీసుకుంటున్నారని గుర్తు చేశారు. ఖమ్మం ప్రజలకు, చిన్న పిల్లలకు ఆహ్లాదం కోసం ప్రతి డివిజన్లలో పార్కులు,అందులో ఓపెన్ జిమ్‌లు, పబ్లిక్ టాయిలెట్స్, తాగునీరు ఇలా అనేకం వసతులు అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. నగరంలో అన్ని ప్రాంతాల్లో పార్కులు, ఓపెన్ జిమ్ లు, పబ్లిక్ టాయిలెట్స్, వెజ్ అండ్ నాన్-వెజ్ మార్కెట్ లు, అన్ని ప్రాంతాలలో రైతు బజార్ లు, వాక్ వే లు, సెంట్రల్ లైటింగ్ లు, వైకుంఠదామాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, ఫుట్ పాత్ లు, మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీరుకొసం ఓవర్ హెడ్ టాంక్ లు, అన్ని జంక్షన్ లలో కూడళ్లు, ఇలా అనేక అభివృద్ధి పనులు చేసుకుని ప్రజలకు మెరుగైన వసతులు సౌకర్యాలు అందిస్తున్నామని అన్నారు.

కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ దొరేపల్లి శ్వేత, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రంజిత్, మునిసిపల్ డి.ఈ..రంగారావు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

కేవలం రూ.299/- లకే
పుట్టినరోజు శుభాకాంక్షల యాడ్
మీరు.. మీ స్నేహితులు.. బంధవులు.. చిన్నారులు
పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలనుకుంటున్నారా..
అయితే మీకోరిక తీర్చేందుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం చేసేందుకు
విజయం తెలుగు దిన పత్రిక సిద్ధంగా ఉంది.
కేవలం రూ.299 లకే 4X6 సైజులో పుట్టిన రోజు ప్రకటన ప్రచురిస్తాం
ఎందుకు ఆలస్యం.. వివరాలకు సంప్రదించడి
8309315365







# జిల్లాలో ఓ కుటుంబం కుల బహిష్కరణ

- ప్రేమ జంట కులాంతర వివాహం
- అడ్డు జెప్పిన కులపెద్దలు.. అంగీకరించలేదని కులాన్ని బహిష్కరిస్తూ అగ్రిమెంట్లు
- ఆగ్రహించిన కుటుంబం.. వీఎం బంజర ం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు
- దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**(ఖమ్మం ప్రతినిధి-విజయంన్యూస్):** ఖమ్మం జిల్లాలో కులాంతర వివాహం చేసుకున్నందుకు ఒక కుటుంబాన్ని కుల బహిష్కరణ చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగోకి వచ్చింది.

వివరాల్లోకి వెళితే...పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామంలో మందుల కులానికి చెందిన పెంౖడ రాంబాబు పెద్ద కుమార్తె జీవితకు... ఎస్సీ కులస్తుడు అయిన సంపత్ లకు సంవత్సరం క్రితం కులాంతర ప్రేమ వివాహం జరిగింది. సంపత్, జీవిత లు ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నారు.

ఇదిలా ఉండగా జీవిత కుల పెద్దలు....తండ్రి పెంౖడ రాంబాబు, సోదరుడు పెంౖడ గోపాలరావు కుటుంబాన్ని కుల పెద్దలు కక్షపూరితంగా తమ కులం నుంచి బహిష్కరిస్తున్నట్టుగా ఒక లేఖను విడుదల చేశారు. పెంౖడ రాంబాబు, గోపాలరావు కుటుంబ సభ్యుల ఇళ్లకు శుభకార్యాల నిమిత్తం కులంలోని వారు ఎవరైనా వెళ్ళినచో 2,000 రూపాయలు, వాళ్లతో మాట్లాడితే 1,000 రూపాయలు మందుల కులానికి చెందిన అమ్మాయి వేరే కులం వారితో పెళ్లి జరిగినట్లయితే 10,000 మందులు కులానికి చెందిన అబ్బాయి వేరే కులం అమ్మాయితో పెళ్లి జరిగినట్లయితే 20,000 వేల రూపాయలు జరిమానా విధిస్తామన్నట్లుగా ఒక లేఖను విడుదల చేసి వాట్సాప్ గ్రూపులో పెట్టడం కలకలం రేపింది.

ఈ విధంగ తమ కుటుంబాన్ని కుల బహిష్కరణ చేస్తూ వాట్సాప్ గ్రూపులో ప్రచారం చేస్తున్నారని మనస్తాపంతో ఆత్మహత్య చేసుకోవాలనుకున్నామని పెంౖడ రాంబాబు, గోపాలరావు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. కుల బహిష్కరణ చేస్తున్నట్లు ప్రకటించిన 13 మందిపై విఎంమంజర్ పోలీస్ స్టేషన్లో కేసు పెట్టామనీ... తమను మానసికంగా క్షోభకు గురిచేసిన వారిపై పోలీసు వారు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలంటూ వారు డిమాండ్ చేస్తున్నారు.దీంతో విచారణ చేపట్టిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అయితే ఈ 13మంది పెద్దమనుషులపై కేసు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు.

# హాత్ సే హాత్ జోడో కార్యక్రమం విజయవంతం చేయాలి

- ఖమ్మం జిల్లా సోషల్ మీడియా సమావేశంలో సూచించిన జిల్లా అధ్యక్షుడు పువ్వాళ

**ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్:** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనములో ఈరోజు జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ అధ్యక్షతనహాత్ సే హాత్ జోడో కార్యక్రమమును విజయవంతం చేయాలని, గ్రామ గ్రామాన పార్టీ జెండాను ఆవిష్కరించి, గడపగడపకు హాత్ సే హాత్ జోడోయాత్ర యొక్క ఉద్దేశాలను, వివరించాలని, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని జిల్లా సోషల్ మీడియా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లెల అజయ్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ పమ్మి అశోక్, కో- కోఆర్డినేటర్ బండి మాధవరావు, ఖమ్మం నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏలూరి రవి



కోఆర్డినేటర్ సాయి,మధిర కో కోఆర్డినేటర్ జహంగీర్, పాలేరు కోఆర్డినేటర్ సుదర్శన్,వైరా కోఆర్డినేటర్ నర్సింహారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లో సోషల్ మీడియా మరింత బలోపేతం చేయాలని,పార్టీ కార్యక్రమాలు పార్టీ సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని,పార్టీకి, పార్టీలో నాయకులకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా తీవ్ర చర్యలు తీసుకుంటామని జిల్లా అధ్యక్షులు వారికి దిశా నిర్దేశం చేశారు.

# తాతా నిఖిల్‌కు నివాళులు "మంత్రి పువ్వాడ అజయ్ కుమార్"

**తిరుమలాయపాలెం, జనవరి 22 (విజయం న్యూస్):** తిరుమలాయ పాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామం, తాత నిఖిల్ బెంగ ళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సోదరుడు తాతా విశ్వేశ్వరరావు, నాగమణి





దంపతుల కుమారుడు తాతా నిఖిల్ మృతి చెందారు. ఈ మేరకు తిరుమలయి పాలెం మండలం పిండిప్రోలు గ్రామంలోని వారి నివాసంనకు వెళ్లి వారి కుటుంబాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పరామర్శిం చారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం నిఖిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు నిఖిల్ ఆత్మకు



శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు ఎమ్మెల్సీ తాతా మధు, సుడా ఛైర్మన్ విజయ్, కార్పొరేటర్ నాగండ్ల కొటి, తాతా వెంకట కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్

- పోలీసుల మేరపు దాడి
- 8 మంది పై కేసు నమోదు: ఎస్సై రామారావు

**కారేపల్లి జనవరి22 (విజయం న్యూస్):** మండలంలోని ఉసిరికాయలపల్లి గ్రామ సమీపములో స్మశాన వాటిక వద్ద బహిరంగ ప్రదేశములో పేకాట ఆడుతున్న 8 మంది వద్ద 10300 నగదు స్వాధీనము చేసుకోని కేసు నమోదు చేసినట్లు కారేపల్లి ఎస్.ఐ పి.రామారావు తెలిపారు. ఆదివారం మధ్యాన్నం విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చెయ్యగా ఉసిరికాయలపల్లికి చెందిన లకావత్ రత్న, యెల్లబోయిన ప్రేమ్, బోడ సుధాకర్, గుగులోత్ కిరణ్ ,బోడ సాయి ,లకావత్ సుందర్, మూడు వీరన్న, గుగులోత్ దస్రు దొరకగా పంచానామా నిర్వహించి వారివద్ద నగదు స్వాదీనం చేసుకున్నామని ,మండలములో ఎవరైనా పేకాట ఆడుతుంటే వెంటనె సమాచారమందించాలని కొరారు. ఈ దాడులలో సిబ్బంది సుధాకర్, వెంకన్న, శంకర్, నాగేశ్వర రావు పాల్గోన్నారు.





# రూ.2లక్షల బీమా చెక్కు పంపిణి

**సత్తుపల్లి, జనవరి 22 (విజయం న్యూస్):** సత్తుపల్లి మండల పరిధిలోని రేజర్ల గ్రామపంచాయతీలోని మద్దేల రాంబాబు అనారోగ్యం కారణం వల్ల ఇటీవల మరణించారు. సత్తుపల్లిలోని ఎస్బీఐ (ఏడీబీ) బ్యాంకులో జీవన్ జ్యోతి బీమా కల్గి





ఉన్నాడు. సాధారణం పొందిన కారణంగా ఈ బీమా పొందినవారు మృతిచెందితే రూ.2లక్షల కవరేజీ అందుతుందని బ్రాంచ్ మేనేజర్ వేణు బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన చేతుల మీదుగా క్లయిమ్ చేసిన రూ.2లక్ష ల బీమా చెక్కు ను మృతుని భార్య మద్దేల లక్ష్మి కి అందచేశారు. ఈ సందర్బంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరి గా ఏదో ఒక ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యులు రక్షణగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మిత్ర జక్కుల కుమారి, బ్యాంకు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



**సత్తుపల్లి పట్టణం, వెంగళరావునగర్‌కు చెందిన తాటికొండ శివ సత్యనారాయణ - రమాదేవి దంపతుల కుమార్తెలు, కోమల సాయి లక్ష్మి పార్థమిల ఓణీల వేడుకకు హాజరై ఆశీర్వదించిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య గారు. వీరితోపాటు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వార్డు కౌన్సిలర్ నాగుల్ మీరా, చమన్ వెంకటేశ్వరరావు, షేక్ సీలార్, చింటు, షహీద్, చిన్నారి, తాటికొండ వేంకట చారీ తదితరులున్నారు.**

# ఫ్రెండ్స్ యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**అశ్వాపురం, జనవరి 22, (విజయం న్యూస్):** మండలంలోని మొండికుంట గ్రామానికి చెందిన చెను పిచ్చయ్యకు మెదడులో రక్తం గడ్డకట్టి వైద్యం చేయించుకోలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతునట్లు తెలుసుకొని మల్లెల మడుగు




గ్రామానికి చెందిన కొంత మంది యువకులు ఫ్రెండ్స్ యూత్ ఫౌండేషన్ ని స్థాపించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిచ్చయ్యకు ఆదివారం రూ 3,200 ఆర్థిక సహాయం అందించారు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నటువంటి విషయం తెలుసుకున్న గ్రామస్తులు యువకులని అభినందించి, ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేసి గ్రామానికి మంచి గుర్తింపు తేవాలి అని కోరారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**అశ్వాపురం, జనవరి 22, (విజయం న్యూస్):** మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఆదివారం



పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ చెక్కులను పంపిణీ చేశారు. మిట్టగూడెం అమ్మగారి పెల్లి గ్రామాలకు చెందిన గోవిందమ్మకు రూ.26,000, సువర్ణ కుమారికు రూ 26,500 విలువ గల సిఎంఆర్ రిలీఫ్ చెక్కుల ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మొండికుంట సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గజ్జల లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నేలపట్ల సత్యనారాయణ రెడ్డి, ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు ఎస్ కె నయీమ్, బానోత్ రాందాస్ నాయక్, ఐతం సత్యనారాయణ, నజీర్ సోను, దాసరి దాస్, మందా హుస్సేన్, ఇసంపల్లి పున్నారావు, మోదుగు వంశీ, డేవిడ్, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాలు,క్రీడా సామాగ్రి వితరణ

**నూగురు వెంకటాపురం/జనవరి 22:** ఆలుబాక పోలీస్ క్యాంప్ లో వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. శివప్రసాద్ చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు యువకులకు బ్యాడ్మింటన్, వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ములుగు




జిల్లా, వెంకటాపురం మండలం,ఆలుబాక పోలీస్ క్యాంపులో పోలీసులు, సిఆర్పిఎఫ్ 58/ఎ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆదివారం సివిక్ యాక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలుబాక సి ఆర్ పి ఎఫ్58/ఎ ఏసి అనిల్ చంద్రమోర్,సి ఆర్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ తిరుపతి,పేరూరు ఎస్సై హరీష్,ఆలుబాక సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ పరీక్షలు

● **మొత్తం 6664 మందికి 5,194 మంది హాజరు**

**ఖమ్మం, జనవరి 22(విజయంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆదివారం నిర్వహించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు.



ఆదివారం కలెక్టర్ స్థానిక ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్, రెజోనెన్స్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో పరీక్ష నిర్వహణకు 19 కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు, పరీక్షలకు 6,664 మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. పరీక్ష ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్స్ లో జరిగినట్లు, ఉదయం సెషన్ కి 5,194 మంది (77.94%) హాజరుకాగా, మధ్యాహ్నం సెషన్ కి 5166 మంది (77.52%) మంది హాజరయ్యారని ఆయన తెలిపారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, చీఫ్ సూపరింటెండెంట్లు రమేష్, ప్రసన్న రావు, లైజనింగ్ అధికారులు శ్రీనివాసరావు, రవిబాబు, సహాయ లైజనింగ్ అధికారులు కరుణ, కృష్ణ తదితరులు ఉన్నారు.

## నేడు కొత్త కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ డే: జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం, జనవరి 22:** ప్రతి సోమవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించే గ్రీవెన్స్ డేను నేటి సోమవారం నుండి సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం వివి పాలెంలో నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు గమనించి సహకరించాలని, గ్రీవెన్స్ డేలో దరఖాస్తుల సమర్పణకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం, వివి పాలెంకు రావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉర్దూ మదర్సాను ప్రారంబించిన ఎమ్మెల్యే సండ్ర

**కల్లూరు జనవరి22 (విజయం న్యూస్):** కల్లూరు పట్టణంలోని ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో ఉర్దూ మదర్సా నిర్మాణ దాత మహమద్ అన్సార్ ఆలీ ఏర్పాటు చేసిన ఉర్దూ మదర్సాను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బెను కట్ చేసి ప్రారంభించారు.సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో తెలుగు, ఇంగ్లీష్, హిందీతో పాటు, ఉర్దూను కూడా బోధించడానికి అవకాశం కల్పి స్తుందని, అన్ని మతాలకు కులాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ, గౌరవిస్తూ గొప్ప లౌకిక వాదంతో అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు.రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాతో పాటు,నూతన వధువుకుతెలంగాణ ప్రభుత్వం తరపున లక్ష రూల షాది ముబారక్ చెక్కు అందజేయడం జరుగుతుందని అన్నారు. కల్లూరు శాదీ ఖనా శిథిలావస్థలో ఉన్న విసయం నా దృష్టికి తీసుకురాగా సంబంధిత శాఖ మంత్రి మరియు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి నూతన శాదీ ఖానా నిర్మాణానికి రూ,, 80 లక్షల రూ,,లు మంజూ రు చేపించినట్లు చెప్పారు.అలాగే ముస్లిం మైనార్టీ పెద్దలు తమ దృష్టికి తీసుకొచ్చిన పలు సమస్యలు పరిష్కరానికి కృషి చేసినట్లు చెప్పారు.నియోజకవర్గంలో సత్తుపల్లి, కల్లూరు లలో ఉర్దూ పాఠశాలలు ఉన్నాయని, కల్లూరు లో ఉర్దూ మదర్సా ను మహమద్ అన్సార్ ఆలీ నిర్మాణ దాత గా ఎంతో వ్యయప్రయాసలకు కోర్చి లక్షల రూ,, వ్యయం తో ఉర్దూ మదర్సా ను నిర్మించడం గొప్ప విషియమని, ఇక్కడ ఉర్దూ తో పాటు హరబిక్ కూడా బోధించడానికి ఉపాద్యాయు లను నియమించి సొంత ఖర్చులతో నడిపించడం గొప్ప సేవా భావానికి నిదర్శనం అని కొనియాడారు.కల్లూరు పట్టణ ప్రజల తరపున అన్సార్ ఆలీ కి ప్రత్యేక అభినందన లు తెలియజేశారు.కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు,జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్,మేజర్ గ్రామపంచాయతీ సర్పంచి లక్కినేని నీరజ,రైతు సమన్వయ సమితి ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చంద్రరావు, జడ్పీ మండల కో ఆప్షన్సభ్యులు ఎండి ఇస్మాయిల్, ఎస్.కె కమ్లి ,టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు రామకృష్ణ, కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్,ఎంపీటీసీలు మాదిరాజు లక్ష్మణరావు,కొండూరు కిరణ్, రాచమళ్ళ నాగేశ్వరరావు,ముస్లిం మైనారిటీ కమిటీ పెద్దలు సయ్యద్ అలీ,మాజీ కో ఆప్షన్ సభ్యులు యాకూబ్ ఆలి,సయ్యద్ రావూఫ్, మాజీ సదర్ హనీఫ్,వార్డు సభ్యులు ఆఫ్రోజ్, సైదా,ఇస్సాక్,సయ్యద్ కమ్లి,గౌస్,షఫీ,షేక్ జానీ,కిరణ్,ఏనుగుల అంజి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# "పోచంపల్లి రామచంద్రుకు ఘన నివాళి"

**తిరుమలాయపాలెం, జనవరి 22 (విజయం న్యూస్):** తిరుమలాయ పాలెం మండల పరిధిలోని బీరోలు గ్రామంలో, అంబేద్కర్ అభ్యుదయ సంఘం గ్రామ కోశాధికారి, పోచంపల్లి రామచంద్రు అకాల మరణం చెందిన విషయం తెలుసుకున్న యూనిటీ ఆఫ్ మాల జిల్లా కమిటీ బీరోలు గ్రామం లోని వారి నివాసంలో పార్థిహదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు యూనిటీ ఆఫ్ మాల జిల్లా గౌరవ స్టిరింగ్ కమిటీ సభ్యులు చిలకభత్తిని కనకయ్య పాల్గొని మాట్లాడుతూ శ్రీ, శే, పోచంపల్లి రామచంద్రు పోరాటస్ఫూర్తి గల వాడు తన విద్యార్థి దశలో ప్రగతిశీల భావాలకు ఆకర్షతుడై పిడిఎస్ యు విద్యార్థి సంఘంలో పనిచేశారు మాల సామజిక వర్గానికి, ఎలాంటి అవసరం వచ్చిన తన శక్తిమేరకు ఉపయోగపడేవారు అని అన్నారు అనంతరం జిల్లా కార్యదర్శి గుమ్మడి కనకరాజు మాట్లాడుతూ పోచంపల్లి రామచంద్రు నాకు ఎంతో ఆత్మీయులు నాతోపాటు పీ డి ఎస్ యు విద్యార్థి సంఘంలో పనిచేశారు,1991లో ఆనాటి కమ్యూనిస్ట్ పార్టీ అయిన సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ పార్టీ చేసిన సారా నిషేధం ఉద్యమంలో పని చేశారు అరుణదయ పాటలు పడుతూ కార్యక్రమాలలో పాల్గొనేవాడు అనంతరం 1994 నుండి నేటి వరకు సిపిఎం పార్టీలో ఒక స్థానిక నాయకులుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడని అన్నారు ఈ కార్యక్రమంలో యూనిటీ ఆఫ్ మాల జిల్లా నాయకులు, జాగటి, మధు, సిహెచ్.సీతారాములు పాలేరు నియోజకవర్గ కన్వీనర్ కమటం లక్ష్మణ్ ,మండలసహాయ కార్యదర్శి దామల్ల ఉపేందర్,బూరుగు లక్ష్మణ్, నేతకానీ, వెంకన్న,గుమ్మడి శ్యామ్, లింగమళ్ళ ఇస్సాకు, కమటం, వెంకన్న, గోపాజు, వెంకన్న, గోపాజు, స్వామిదాస్,కమటం విరస్వామి, లతో పాటు తదితరులు



పాల్గొని నివాళులు అర్పించి వారి కుటుంబానికి యూనిటీ ఆఫ్ మాల అన్నివేళలా అండగా ఉంటామని అన్నారు.

## భట్టరాజ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలిగా జనకనూరి శైలజ

**సత్తుపల్లి, జనవరి 22 (విజయం న్యూస్):** భట్టరాజ సంఘం జిల్లా స్థాయి ఎన్నికలలో సత్తుపల్లి పట్టణానికి చెందిన జనకనూరి శైలజ జిల్లా ఉపాధ్యక్షురాలిగా ఎన్నిక అయ్యారు. జిల్లా సంఘ ఎన్నికలు ఆదివారం ఖమ్మం పట్టణంలో జరిగాయి. ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా కమిటీలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కూరపాటి రంగరాజు, టి.వి. పుల్లంరాజులతో పాటు సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో శైలజ కూడా ఉన్నారు. సంఘ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అంటూ తనను ఉపాధ్యక్షురాలిగా ఎన్నుకున్న జిల్లా సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సత్తుపల్లి భట్టరాజ సంఘం శైలజకు అభినందనలు తెలిపారు. భాస్కరిణి వీరంరాజు, విలాసకవి వెంకట రాజు, డా. కూరపాటి శ్రీనివాసరాజు, ధేనువు కొండ శ్రీనివాసరాజు, వందన, బి. మధుసూదన రాజు, శ్రీకాంత్ శైలజకు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.



## పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక

**మణుగూరు జనవరి 22 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో గల సింగరేణి కాలర్స్ హై స్కూల్ లో 1994 -1995 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు విద్యార్థినులు అందరూ







కలిసి స్థానికంగా ఉన్న సమ్మక-సారక్క గుడి వద్ద గల ఎంకే ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఒకరిని ఒకరు ఆప్యాయతతో పలకరించు కొని వారి బాల్యపు జ్ఞాపకాలను మరి ఒకసారి ఆనందంగా పంచుకున్నారు .అనంతరం వారు చదువుకున్న సింగరేణి కాలరీస్ హై స్కూల్ ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడి వారి మధుర జ్ఞాపకాలను మరొకసారి గుర్తు చేసుకున్నారు .పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వాట్సాప్ ల ద్వారా రెండు నెలల కాలంలోనే విద్యార్థులందరూ ఒకటిగా చేరి వారి కలయిక తేదీని జనవరి 22 తేదీన మణుగూరు పట్టణంలో కలుసుకోవాలని అందరూ నిర్ణయించుకొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.








## ఖమ్మం నగరం రాష్ట్రానికే ఆదర్శం : మంత్రి పువ్వాడ

- **75 ఏళ్లలో జరగని అభివృద్ధి ఏడేళ్ళలో జరిగింది.**
- **నాడు కనీస సౌకర్యాలు లేని ఖమ్మం నేడు కార్పొరేషన్లుకు రోల్ మోడల్.**
- **కేసీఆర్, కేటీఆర్ సహకారంతోనే ఇంతటి అభివృద్ధి సాధ్యం అయింది.**
- **ఖమ్మంలో రూ.2.28 కోట్లతో సెంట్రల్ డివైడర్, లైటింగ్‌ను ప్రారంభించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**(ఖమ్మం ప్రతినిధి- విజయం న్యూస్):** ఖమ్మం నగరంలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి యావత్ రాష్ట్రానికే ఆదర్శమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 58వ డివిజన్ రాపర్తి నగర్ సెంటర్ నుండి టీఎన్జీవోస్ కాలని వరకు రూ. 2.28 కోట్లతో నిర్మించిన సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ ను మంత్రి పువ్వాడ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గడిచిన ఎనిమిదేళ్లలో రాష్ట్రప్రభుత్వం ఖమ్మం అభివృద్ధికి కోట్లాది రూపాయలు విడుదల చేసిందన్నారు. 75 ఏళ్లలో జరగని అభివృద్ధి కేవలం ఏడేళ్లలోనే సాధ్యమైందన్నారు. ఖమ్మం ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాడు ఖమ్మం నగరం అత్యంత దారుణమైన దుస్థితిలో సరైన రోడ్లు లేక, త్రాగునీరు రాక ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు, ఇరుకైన దారులు, రోడ్ల మీద చెత్త చెదారంతో దుర్గంధభరితంగా ఉండేదన్నారు.

సొంత ఇంటిని శుభ్రం చేసుకున్న మాదిరిగా ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటూ నేడు ఖమ్మం రాష్ట్రానికే ఆదర్శంగా నిలువటం గర్వంగా ఉందన్నారు. తాను ఖమ్మం అభివృద్ధిలో భాగస్వాములు అయి తన వంటి కర్తవ్యంగా ఖమ్మంను టైర్ సిటీస్ వరుసలో నిలుపలని దృఢంగా సంకల్పించుకున్నానని అది నేడు ఆచరణలో చేసి చూపించగలిగామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో, పురపాలక మంత్రి కేటిఆర్ సహకారంతో నేడు ఖమ్మం రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లుకు ఆదర్శంగా నిలువడం మనకు గర్వకారమన్నారు. ఖమ్మం నగరంలో ఒకప్పుడు వాటర్ ట్యాంకులు గల గల అంటూ తిరుగుతానే ఉండేవి.. ఇప్పుడు ఉన్నాయా.. ఎక్కడైనా కనిపించాయా చెప్పాలన్నారు. "నగరంలో వేసవిలో అసలు కరెంట్ ఉండేదే కాదు. కానీ ఇప్పుడు రెప్పపాటున కరెంట్ పోతుందా. అపార్ట్మెంట్‌లలో ఎప్పుడు జనరేటర్లు నడుస్తానే ఉండేవి. ప్రతి ఇంట్లో ఇన్వెర్టర్లు నడుస్తానే ఉండేవి. గత ప్రభుత్వాలు పరిశ్రమలకు పవర్ హాలిడే ఇచ్చేవారు. ఇప్పుడు అవన్నీ ఉన్నాయా గమనించాలన్నారు. ఖమ్మం నగరం చిన్న చిన్న రోడ్లతో ట్రాఫిక్ సమస్యలతో ఉండేది.. ఇపుడు ఎక్కడ అయిన ఏ రోడ్లు చూసినా విశాలంగా ఉన్నాయి. రోడ్లు విస్తరించాం, ఖమ్మంలో సరైన స్మశాన వాటిక ఒక్కటి కూడా ఉండేది కాదు. కానీ ఇప్పుడు బల్లేపల్లి, కాల్వఒడ్డు వైకుంఠధామంల ముందు సెల్ఫీలు తీసుకుంటున్నారని గుర్తు చేశారు. ఖమ్మం ప్రజలకు, చిన్న పిల్లలకు ఆహ్లాదం కోసం ప్రతి డివిజన్లలో పార్కులు, అందులో ఓపెన్ జిమ్‌లు, పబ్లిక్ టాయిలెట్స్, తాగునీరు ఇలా అనేకం వసతులు అందుబాటులోకి తీసుకొచ్చామని, తెలంగాణ ప్రభుత్వం ఖమ్మం ప్రజా అవసరాల కోసం, అభివృద్ధి కోసం 1800 కోట్ల రూపాయల నిధులు ఇచ్చిందన్నారు.

నగరంలో అన్ని ప్రాంతాల్లో పార్కులు, ఓపెన్ జిమ్ లు, పబ్లిక్ టాయిలెట్స్, వెజ్ అండ్ నాన్-వెజ్ మార్కెట్ లు, అన్ని ప్రాంతాలలో రైతు బజార్ లు, వాక్ వే లు, సెంట్రల్ లైటింగ్ లు, వైకుంఠదామాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, ఫుట్ పాత్ లు, మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీరుకొసం ఓవర్ హెడ్ టాంక్ లు, అన్ని జంక్షన్ లలో కూడళ్లు, ఇలా అనేక అభివృద్ధి పనులు చేసుకుని ప్రజలకు మెరుగైన వసతులు, సౌకర్యాలు అందిస్తున్నామని అన్నారు.

నగరపాలక సంస్థ పరిధిలో ఎక్కడైనా చిన్న సమస్యలు తలెత్తినా తక్షణమే స్పందించి పరిష్కరించుకుంటున్నమని వివరించారు.

కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ దొరేపల్లి శ్వేత, సుడా చైర్మన్ విజయ్, పబ్లిక్ హెల్త్‌ఈఈ రంజిత్, బీసీ రంగారావు, నాయకులు ఊట్కూరి రవికాంత్, మహేష్, శ్రీనివాస రావు, నాగమణి, మాధవి, సోమయ్య, విశ్వనాథ చారి, పైడిపల్లి సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర

- **కళ్యాణ్ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.**

**తల్లాడ జనవరి 23విజయం న్యూస్:** ఖమ్మం జిల్లా తల్లాడ పరిధిలోని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు స్థానిక రైతు వేదికలు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య లబ్ధిదారులకు అందించారు. అనంతరం మండల పరిధిలోని పలు కుటుంబాలను



పరామర్శించారు. తల్లాడ రెడ్డిగూడెం గ్రామానికి చెందిన గాజుల తిరుపతిరావు ఇటీవల ప్రమాదశత్తు చెరువులో ఇతకు వెళ్లి మరణించగా ఆదివారం నిర్వహించిన దశ దిన కార్యక్రమంకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు హార్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నూతనకల్ గ్రామానికి చెందిన పమ్మి మురళి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారి ఇంటికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వెళ్లి మురళి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు హార్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబనికి అండగా ఉంటానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాస రావు, జడ్పీటీసీ దిరిసాల



ప్రమీల, బిఆర్ యస్ మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహన్ రెడ్డి, సర్పంచ్ బద్దం నిర్మల, తూము శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శెట్టిపల్లిలక్ష్మణ్ రావు, బి. ఆర్. యస్ మండల నాయకులు బద్ధం కోటి రెడ్డి, లోకేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సుబ్లేడులో డా.విశారదన్ బహిరంగ సభ

**తిరుమలాయపాలెం, జనవరి 22 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలో 23 జనవరిన సోమావారం డి.ఎస్.పి అధినేత



డాక్టర్.విశారదన్ మహరాజ్ బిసి, ఎస్సీ, ఎస్టీ, ప్రజల స్వరాజ్య స్థాపన కై చేపట్టిన 10000 కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర సుబ్లేడు గ్రామానికి చేరుకుంటుంది

ఈ సందర్భంగా సుబ్లేడు గ్రామ ఇంచార్జ్ కొండ నాగరాజు ఆధ్వర్యంలో గ్రామ పాలేరు సెంటర్‌లో గల అంబెద్కర్ విగ్రహం వద్ద బహిరంగ సభ నిర్వహించబడును అని పత్రిక ప్రకటనలు తెలిపారు తిరుమలయపాలెం మండలంలోని బి సి, ఎస్ టి, ఎస్ సి ప్రజలు అగ్రకుల ప్రజాస్వామ్య వాదులు, నాయకులు, విద్యార్థులు, మహిళలు సబండ వర్గాలు వారు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని దళిత్ శక్తి ప్రోగ్రాం జంబుద్వీప జన జాగృతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు

## కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జీని కలిసిన పగడాల మంజుల

**కారేపల్లి జనవరి22 (విజయం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జీ మాణిక్యారావు థాక్రే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు



డాక్టర్ సునితరావులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షులురాలు పగడాల మంజుల ఆదివారం కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, పార్టీ అభివృద్ధికి తీసుకవల్సిన చర్యలపై వారికి విన్నవించినట్లు పగడాల మంజుల తెలిపారు. రానున్న ఎన్నికల నేపధ్యంలో కాంగ్రెస్‌పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయటంలో చురుకైన పాత్ర పోషించాలని థాక్రే కోరినట్లు తెలిపారు. రేవంత్‌రెడ్డి చేయనున్న పాదయాత్రకు ప్రజలను సమీకరించాలని నేతలు కోరినట్లు ఆమె తెలిపారు.

## నాలుగు సం..లు పూర్తి, ఐదవ సం.. "పాలకులకు" అభినందనలు



**తిరుమలాయపాలెం, జనవరి 22 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం లోని అన్ని గ్రామ పంచాయతీల పాలకవర్గాలకు పరిపాలన విధానాన్ని నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని 5 సంవత్సరం లో అడుగుపెడుతున్న సందర్భంగా అన్నీ గ్రామపంచాయతీల సర్పంచ్,లకు ఉప సర్పంచ్, లకు వార్డ్ సభ్యుల,కు అందరికి,మండల నాయకులు, సంఘాల, ప్రజానీకం తరపున అందరికీ పాలేరు నియోజకవర్గ యువజన సోషల్ మీడియా కోఆర్డినేటర్ పిడమర్తి రాజేష్ హార్దిక శు భాకాంక్షలు తెలిపారు.

## దశదిన కర్మకు హాజరైన బిఆర్ఎస్ నేతలు


**కారేపల్లి జనవరి22 (విజయం న్యూస్):** కారేపల్లి మండలం పాత కమలాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు వడ్డే శ్రీనివాసరావు దశదిన కర్మకు ఆదివారం హాజరై చిత్రపటానికి పూలతో నివాళులర్పించిన మండల అధ్యక్ష కార్యదర్శిలు పెద్దబోయిన ఉమశంకర్, ఇస్లావత్ బన్సీలాల్ లు, వైస్ ఎంపీపీ



రావూరి శ్రీనివాసరావు, మండల రైతుబందు కన్వీనర్ గుగులోత్ శ్రీను, స్థానిక ఎంపీటీసీ దారావత్ పాండ్య నాయక్, స్థానిక సర్పంచ్ గుగులోత్ పద్మ మంగ్య, సొసైటీ డైరెక్టర్ సీనియర్ నాయకులు అడ్డగోడా ఐలయ్య, సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, సర్పంచ్ బానోత్ కుమార్, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, చాగంటి కోటయ్య, మండేపూడి వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, నాగేశ్వరావు, యువజన నాయకులు భూక్య రాంకిషోర్ నాయక్, వార్డు సభ్యులు గుగులోత్ భారతీ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాతా నిఖిల్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి

**తిరుమలాయపాలెం, జనవరి 22 (విజయం న్యూస్):** తిరుమలాయ పాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామం, బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అద్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా





మధుసూదన్ సోదరుడు తాతా విశ్వేశ్వరరావు, నాగమణి దంపతుల కుమారుడు తాతా నిఖిల్ మృతి చెందిన విషయం విధితమే తిరుమలయిపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలోని కుటుంబాన్ని ఎమ్మెల్సీ, రాష్ట్ర రైతు బందు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శించారు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. అనంతరం నిఖిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో తాతా వెంకట కృష్ణయ్య, తాతా రవీందర్, టీవీ బాబు, ముత్యాల వెంకట అప్పారావు, కాటేపల్లి నవీన్, ముళ్ళ కిషోర్ తదితరులు ఉన్నారు.





# ప్రకృతి, వానర ప్రేమికుడు ఏసీపీ వెంకటేష్

### మూడేళ్లుగా వానర సేవలో వెంకటేష్

### రాష్ట్రంలో తొలిసారిగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కోతుల కోసం వానరవనం

**ఏన్కూర్, జనవరి 21 (విజయం న్యూస్):** ఆయన పేరు ఎన్. వెంక టేష్. కల్లూరు ఏసీపీగా బాధ్యతలు స్వీకరించి సుమారు 4 సంవత్సరాలు. విధులను ఎంత బాధ్యతగా నిర్వహిస్తారో.... పర్యావరణ పరిరక్షణలోనూ, వానరాలను ప్రేమించడంలోనూ అంతే బాధ్యతగా వ్యవహరిస్తారు. ఇందుకు తార్కాణమే ఆయన సత్తుపల్లిలో తన కార్యాలయం ప్రాంగణంలో రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన వానరవనం. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో తొలిసారిగా ఏర్పాటుచేసిన వానర వనంగా దీనికి గుర్తింపు లభించింది. తన పరిధిలో ఉన్న అన్ని ప్రాంతాలలోనూ ప్రకృతి పరిరక్షణ లో భాగంగా తన వంతు బాధ్యతగా మొక్కలను నాటుతున్నారు. ఏన్కూరు మండలం నాచారం గుట్టపై గల వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో, అదే మండలంలో గార్లొడ్డు లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో నాటిన మొక్కలు ఇందుకు ఉదాహరణగా చెప్పొచ్చు.

### మూడేళ్లుగా కోతుల కోసం నిత్యం ఆహారం అందజేత

ఆయన ఎటు వెళ్లినా తన వాహనంలో మొక్కలు , ఆహార పదార్థాలు సిద్ధంగా ఉంటాయి. మార్గమధ్యంలో కోతులు కనిపించగానే ఆగి వాటికి ఆహారం అందజేయడం అతనికి నిత్య కృత్యం. కరోనా సమయంలో లాక్ డౌన్ కారణంగా ఆలయాలు మూతపడటంతో భక్తులు రాక లేకపోవడంతో సమీపంలోని కోతులు ఆహారం కోసం అలమటించడం ఆయనను కలచివేసింది. దీనిని దృష్టిలో ఉంచుకొని ఆనాటి నుండి పెనుబల్లి మండలం నీలాద్రిశ్వర ఆలయ ప్రాంగణంలో గత మూడు సంవత్సరాలుగా కోతుల కోసం నిత్యం అన్నదానం ఏర్పాటు చేశారు. వారానికి ఒకసారి అక్కడికి వెళ్లి ఆ కార్యక్రమాన్ని పర్యవేక్షించడంతోపాటు కోతులకు పండ్లు కూడా అందజేస్తుంటారు. విధి నిర్వహణలో భాగంగా మండల పాడు మందాకిని నర్సరీ తదితరుచోట్ల కోతులకు ఆహారం అందజేస్తూ సత్తుపల్లి ప్రాంతంలో వానర సేవకుడిగా పిలవబడుతున్నారు.



### ప్రకృతితోనే మానవ మనుగడ సాధ్యం

**- ఎన్. వెంకటేష్, ఏసిపి, కల్లూరు**



పకృతి పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం, వానర సంరక్షణ కోసం నా వంతు కృషి చేస్తున్నాను. ప్రకృతి సమతుల్యత కోసం జంతు జీవాల పట్ల సేవా భావంతో ఉండటం వలన ప్రకృతి సమతుల్యతను పాటించినట్లు అవుతుంది. మనిషి ప్రకృతిలో భాగమే కాబట్టి దానిని కాపాడుకుంటేనే అది మనల్ని కాపాడుతుంది. విద్య నిర్వహణతో పాటు సామాజిక స్పృహతో ఈ కార్యక్రమాలు నిర్వహించడం నాకు ఆత్మ సంతృప్తి నిస్తుంది. నిత్య జీవితంలో అనేక ఒడిదుడుకుల నుంచి ఉపశమనం లభిస్తుంది.